# రక్తదాత

-కోన వెంకట నాగ ఆంజనేయులు



నీరసం తగ్గి ప్రాణం లేచివచ్చినట్లయింది ముసలయ్యకు. చేతిలోని నోట్లవంక అప్యాయంగా చూసుకున్నాడు. ఓసారి నోట్లన్నింటిని విడి విడిగా తడిమిచూసుకున్నాడు.

ఆ డబ్బు తన రక్తం!తన రక్తాన్ని అమ్మిసంపాదించిన ఆసొమ్ము తనకు కొద్దిరోజులుమాత్రమే అన్నం పెట్టగలదు.

ఆ తరువాత?

ముసలయ్య రక్తంతో నిండిన సీసా తీసుకుని నర్స్ లోవలికి వెళ్ళిపోయింది.

నెమ్మదిగా లేచి మూలనున్న తన సంచీ తీసుకుని హాస్పటల్‌లోంచి బయటికి వచ్చేశాడు ముసలయ్య.

"ఊఁ యింకలే! యిదిగో నీ డబ్బు" అంటూ చేతిలో కొన్ని పదిరూపాయల నోట్లు ఉంచింది నర్సు.

ముసలయ్య నెమ్మదిగా మంచం మీదనుండి లేచాడు. చాలా నీరసంగా ఉంది. కాళ్ళు తేలిపోతున్నాయి. మంచంమీదనుండి లేచి ప్రక్కనున్న బల్లమీద కూర్చోవడానికి చాలా శ్రమపడాల్సి వచ్చింది.

నెమ్మదిగా-నర్సు తీసుకువచ్చియిచ్చిన బ్రెడ్ తిని, చప్పగా చల్లారిపోయిన పాలు త్రాగేడు. కొంచెం

ఒంట్లో ఓపిక ఉన్నంత కాలం వడ్రంగిపని చేసి కుటుంబాన్ని పోషించుకువచ్చాడు తను.

రెక్కలొచ్చిన మగపిల్లలు ముగ్గురూ తమతమ దారులు వెతుక్కుని వెళ్ళిపోయారు. భార్య, పెళ్ళికాని ఆడపిల్లను పోషించవలసిన బాధ్యత పూర్తిగా తనదే.

వయసు పైబడి-కళ్ళజోడు పెట్టుకున్నా కళ్ళు కనబడకపోవడంతో వడ్రంగిపని సాగడంలేదు. మరోపని చెయ్యడం ముసలయ్యకు చేతకాదు.

అందుకే కళ్ళు సరిగ్గా కనిపించకపోయినా-వీధి వీధి తిరిగి చిన్న చిన్న వడ్రంగి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకొస్తున్నాడు.

నాలుగు రోజుల్నుండీ ఆ పనీ దొరక్క యింటిల్లి పాదీ పస్తులుంటున్నారు.

రక్తం అమ్మితే డబ్బులొస్తాయని ఎవరో చెబితే హాస్పటల్‌కి వచ్చిరక్తం అమ్ముకున్నాడు.

ఒక బాటిల్ నిండిన తరువాత మరో బుడ్డి రక్తం తీసుకోమని బ్రతిమలాడాడు నర్సుని.

యింకో బాటిల్ రక్తం తీసుకోడానికి రూల్స్ ఒప్పుకోవనీ- అయినా నీ ఒంట్లో ఇంకా రక్తం ఎక్కడుందని నవ్వారు హాస్పటల్‌వాళ్ళు.

బక్కచిక్కిన తన శరీరం వంక చూసుకుని-నిజమే - యింక తన ఒంట్లో రక్తం ఎక్కడుంది అని తనూ నీరసంగా నవ్వుకున్నాడు ముసలయ్య.

నెమ్మదిగా రోడ్‌మీద నడక సాగించేడు ముసలయ్య.

మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటల వేళ-ఎండ నిప్పులు చెరుగుతోంది. ఎర్రటి ఎండను చూడలేక కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. శరీరం నీరసించి పోవడంతో అడుగులు తడబడుతున్నాయి.

అడుగు ముందుకు పడక రోడ్డు మీద తూలుతూ నడుస్తూ-రోడ్డు మధ్యకు వచ్చేసిన ముసలయ్యను వెనక నుండి వస్తున్న బస్సు ఒక్క గుద్దు గుద్దింది.

ఎగిరి అంత దూరాన పడ్డాడు ముసలయ్య.

అతని ఒంట్లో మిగిలిన కాస్త రక్తం రోడ్డుకి కుంకుమ అద్దింది. నలుగురు సాయం పట్టి అదే హాస్పటల్‌లోకి చేర్చేరు ముసలయ్యను.

అర్జంటుగా రక్తం ఎక్కించాలన్నారు డాక్టర్లు పరీక్ష చేసి.

నర్సు ముసలయ్యను గుర్తు పట్టింది.

అతను అమ్మిన రక్తం బాటిలే తీసుకువచ్చి డాక్టర్‌కి యిచ్చింది.

తనరక్తమే తన ఒంట్లో చుక్కా చుక్కా దిగుతుంటే ముసలయ్యలో కొంచెం కొంచెం చలనం వస్తోంది. ఫుల్‌బాటిల్ రక్తం తిరిగి ముసలయ్య శరీరంలో ప్రవేశించింది.

మరోగంట తరువాత ముసలయ్య మామూలు మనిషయ్యాడు గాయాలు శుభ్రం చేసి కట్లు కట్టింది నర్సు.

సంచిలోంచి నోట్లు బయటకు తీశాడు ముసలయ్య.

హాస్పటల్‌వాళ్ళు తన రక్తమే తనకు తిరిగి ఎక్కించేరని చెప్పింది నర్సు.

వాళ్ళిచ్చిన ఆ డబ్బులు తిరిగి వాళ్ళకు యిచ్చే యాలో, యివ్వనక్ఖరలేదో అర్థంకాక- ప్రశ్నార్థపు చూపుల్తో అలా ఉండిపోయాడు ముసలయ్య. ★


## ఉత్తమ రచనలకు ఉగాది పురస్కారాలు

"ఉగాది పండగ సందర్భంగా రమ్య సాహితీ సమితి ఈ క్రింది విభాగాలలో ఉత్తమ రచనలకు పురస్కారాలు అందిస్తున్నది.

1. ఉత్తమ కథాసంపుటి
2. ఉత్తమ వచన కవితా సంపుటి
3. ఉత్తమ నానీల కవితా సంపుటి
4. ఉత్తమ బాల సాహిత్యం
5. ఉత్తమ నవల

ఆసక్తి కల కవులు,రచయిత(త్రు)లు తమ రచలనలను మూడుకాపీలను మాత్రమే పంపించాలి. 2004,2005,2006సం॥లలో ప్రచురిత మైన రచనలు మాత్రమే పంపాలి. పురస్కారాలకు నగదు బహుమతి కూడా కలదు. ఎంట్రీల సంఖ్యను బట్టి ఆయా విభాగాలలో పురస్కారాల సంఖ్య పెంచబడును.

రచనలుపంపవలసినఆఖరుతేదీ: 28-2-2005

పంపవలసిన చిరునామా :

ఎం.ఆర్.వి. సత్యనారాయణ మూర్తి
అధ్యక్షులు
రమ్యసాహితీ సమితి
జె.వి.ఎల్. రావు నగర్
పెనుగొండ - 534 320

# అస్థిత్వం ఒక ప్రశ్న

ఏది రూపమో ఏది సారమో
కణజాల రహస్యాన్ని
ఛేదించే దారులేవీ
తలచిన సాకార శక్తులేవీ

రూపమిచ్చి
ఒడి చేర్చి లాలించి
స్తన్యమిచ్చి కడుపు నిమిరి
అనువంశిక పెత్తనమిచ్చి
సంస్కారాన్ని అద్దిన అమ్మ
ఆడది కదరా.

సహజీవన మాధుర్యం
ఇంటి వెలుగుల దీపం
వారసత్వ బీజానికి క్షేత్రమిచ్చి
మెట్టింట కాంతులను విరజిమ్మి
తోడు నీడల ఆలి
ఆడది కదరా.

పురుషాహంకార ఘీంకారమది
నిలువెల్లా గుడ్డినమ్మకాల కొలువది
కర్కశంగా చిదిమిన
గర్భఫలాల పిండెలు
వసివాడిన గ్రామమది.

అకారణ లింగ కారణం
కెవ్వమనే ఆనందాతిశయాన్ని నొక్కి
పసిగొంతులో వడ్లగింజలు పోస్తుంది
మూఢత్వ సంకేతాలు
మానవత్వాన్నే పరిహసిస్తుంది.

ప్రతిరాత్రి మంచు కురుస్తూనే ఉంది
పూతలు మాడిపోతూనే ఉన్నాయి
ఎదిగే ప్రతి దశ పరీక్షలై
ఒకటే భయం ఒకటే గగుర్పాటు
ఒకటే గజగజ వణుకు

ఏ ఆచారాల ఫలశ్రుతో యిది.

-దాట్లదేవదానంరాజు

(ఉత్తరప్రదేశ్‌పలోని మహోబా జిల్లాలో తేజ్, ఝరియా, సంతాలీ గ్రామాల్లో ఆడపిల్లల్ని పుట్టగానే చంపేస్తారనే వార్త చదివి.... ఆ చంపే కార్యక్రమం కూడా ఒక వేడుకగా జరుపుతారట.)

# నానీలు

ఎం.ఆర్.వి.సత్యనారాయణమూర్తి

దీపం
నా ప్రియమైన గురువు
వెలుగు నివ్వమని
మౌనంగా బోధిస్తుంది

పార్లమెంటు
ఉన్నంతకాలం
మహిళా బిల్లు
అన్‌టచ్ బులిటీయేనా

మేఘమధనానికి
రాలేదు వర్షం
కాంట్రాక్టర్లకు మాత్రం
కాసుల వర్షం

జీవితం
నిరంతరపోరాటం
గెలుపు ఓటమి
పౌర్ణమి అమావాస్యలు

గర్వాన్ని
తలకెక్కించుకోకు
నిలువులోతు గోతిలో
నిన్ను పడదోస్తుంది

నా దేశంలో
కిరోసిన్ స్నానాలులేనప్పుడే
స్త్రీకి
నిజమైన స్వాతంత్ర్యం.